క్లుప్తంగా

హమాలీల సంక్షేమానికి కృషిచేయాలి



మాట్లాడుతున్న గుంటి వేణు

సిరిసిల్లటౌన్: హమాలీ కార్మికులు శ్రమదోపిడీకి గురికాకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వేణు కోరారు. శుక్రవారం సిరిసిల్లలోని కార్మిక భవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. లారీల్లో ధాన్యం బస్తాలను నిర్ణీత సంఖ్యలో నింపుతుండగా జిల్లా ఉన్నతాధికారి కలుగజేసుకుని కాంట్రాక్టర్లు చెప్పినట్లుగా వినాలని హమాలీలను ఆదేశించడం విడ్డూరమన్నారు. లారీల్లో ఓవర్‌లోడ్ సరుకులు నింపుతున్న సమయంలో కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులో అధికారులు తెలుపాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పట్టించుకొని కార్మిక నాయకులతో చర్చలు జరిపి హమాలీ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో హమాలీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పంతం రవి, నాయకులు అజ్జ వేణు, సోమ నాగరాజు, నల్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసకావద్దు



అవగాహన కల్పిస్తున్న సైకాలజిస్ట్ ప్రవీణ్‌కుమార్

వేములవాడరూరల్: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని సీనియర్ సైకాలజిస్ట్ డా.ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట జెడ్పీహెచ్‌ఎస్‌లో అవగాహన కల్పించారు. సీనియర్ సైకాలజిస్ట్ డా.ప్రవీణ్ కుమార్ పిల్లల్లో మానసిక ఎదుగుదల, మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై వివరించారు. కార్యక్రమంలో డా.దివ్యశ్రీ, హెచ్‌ఎం శ్రీకాంత్‌రావు, ఆరోగ్యవిస్తరణ అధికారి స్వామి, ఆరోగ్య పర్యవేక్షకుడు గంగమరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా కలర్స్‌డే



ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని కిషన్‌దాస్‌పేట ప్రైమరీస్కూల్‌లో శుక్రవారం వైట్ కలర్స్ డే నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలుపురంగు దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. విద్యార్థులకు రంగుల ఉద్దేశం తెలిపేందుకు కలర్స్ డే నిర్వహించినట్లు టీచర్లు తెలిపారు. హెచ్‌ఎం బట్టారి సంపత్‌కుమార్, టీచర్లు నరేశ్, రంజిత, ప్రశాంత్‌కుమార్, నీలిమ, సునీత పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



కోనరావుపేట: మండలంలోని ధర్మారం యాదవసంఘం సొసైటీ అధ్యక్షుడిగా గంగుల ప్రశాంత్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కోఆపరేటివ్ ఎన్నికల అధికారి రాములు తెలిపారు. శుక్రవారం ఎన్నికలు నిర్వహించగా కార్యదర్శిగా కొమ్ము తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా కొమ్ము ఎల్లయ్య, అసరి లక్ష్మణ్, జావ రాములు, మంచాల భాగ్యలక్ష్మి, ముచర్ల లచ్చవ్వను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సాయిబాబా ఆలయంలో భక్తుల పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

రుద్రంగి: మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆయక కమిటీ ఆధ్వర్యంలో పలువురిని శుక్రవారం ఆహ్వానించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, స్థానిక అశ్విని ఆస్పత్రి వైద్యుడు సత్యనారాయణస్వామి, సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్‌లకు శుక్రవారం ఆహ్వానపత్రికలు అందించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గడ్డం జితేందర్, ఉపాధ్యక్షుడు గంట వెంకటేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

తప్పులు లేకుండా సర్వే చేయాలి



తంగళ్లపల్లిలో మాట్లాడుతున్న డీఆర్డీవో శేషాద్రి



బోయినపల్లి: మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో వినోద్, అధికారులు

తంగళ్లపల్లి/బోయినపల్లి: సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను తప్పులు లేకుండా చేపట్టాలని జిల్లా అధికారులు సూచించారు. తంగళ్లపల్లి, బోయినపల్లి మండలాల్లో శుక్రవారం చేపట్టిన శిక్షణ కార్యక్రమంలో సర్వేలో సేకరించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. తంగళ్లపల్లి మండలంలో 30 గ్రామాలకు 11 మంది సూపర్‌వైజర్లు, 110 మంది ఎన్యూమరేటర్లను, బోయినపల్లి మండలంలో 84 మంది ఎన్యూమరేటర్లు, 11 మంది సూపర్‌వైజర్లను నియమించారు. ఎంపీడీవోలు లక్ష్మీనారాయణ, భీమ జయశీల, తహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీవోలు మీర్జా బేగ్, శ్రీధర్, సూపరింటిండెంట్ రమేశ్, ఎంఈవో శ్రవణ్‌కుమార్, ఏఎస్‌వో పరమేశ్వర్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి లత అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో ఎన్యూమరేటర్ల శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మండలంలో 115 మంది ఎన్యూమరేటర్లు, 15 మంది సూపర్‌వైజర్లను నియమించినట్లు తెలిపారు. కుటుంబాల వివరాలను గోప్యంగా ఉంచాలన్నారు. తహసీల్దార్ సురేశ్, ఎంపీడీవో బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ మారుతి రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటరేటర్లకు శిక్షణ నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి శ్రీనివాస్, ఆర్ఐ సంతోష్, మాస్టర్ ట్రైనర్లు నాగిళ్ల రమేశ్, కులేరి ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఖోఖో పోటీలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న అధ్యాపకులు

వేములవాడరూరల్: మహిళా అంతర్జాతీయ ఖోఖో పోటీలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ పి.దేవిక తెలిపారు. కరీంనగర్ జిల్లాలో శాతవాహన విశ్వవిద్యాలయం నిర్వహించిన మహిళా అంతర్ కళాశాలల ఖో ఖో పోటీల్లో మహిళా కళాశాల సిరిసిల్ల విద్యార్థి సత్పుతి సుప్రియ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. సుప్రియను ప్రిన్సిపాల్ పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, ఫిజికల్ డైరెక్టర్ దేవిక, అధ్యాపక బృందం అభినందించారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



సిరిసిల్లటౌన్: పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని టీఎస్‌జీహెచ్‌ఎంఏ జిల్లా అధ్యక్షురాలు జోగినపల్లి అనురాధ పిలుపునిచ్చారు. అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పదో తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా రాష్ట్ర అధ్యక్షుడు రాజభాను చంద్రప్రకాశ్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాన కార్యదర్శి లకావత్ మోతీలాల్, కోశాధికారి మంద రాములు, రాష్ట్ర కౌన్సిలర్లుగా నాగుల భాగ్యరేఖ, దూస గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే 'సహకార' లక్ష్యం



చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘం పనిచేస్తుందని, రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. సహకార సంఘంలో శుక్రవారం ఐదుగురు రైతులకు రూ.48.50 లక్షల రుణాల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. రైతులు వ్యవసాయంతో పాటు దాని అనుబంధ రంగాలైన డెయిరీ, గొర్రెలు, పట్టుపురుగులు, కోళ్లపెంపకం లాంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. రుణాలు అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాల మంజూరుకు కృషి చేసిన డీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, వైస్‌చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు వెంకట నర్సింహరెడ్డి, నర్సింలు, కోనేటి ఎల్లయ్య, కార్యదర్శి కిశోర్‌కుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

సిరిసిల్ల అర్బన్: రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పల్లిమక్త గ్రామానికి చెందిన జాగిరి గణేశ్ (23), జాగిరి నందు (18) సిరిసిల్ల వైపు బైక్‌పై వెళ్తుండగా పట్టణంలోని రంగినేని ట్రస్ట్ వద్ద వేములవాడ మండలం అగ్రహారంకు చెందిన యశ్వంత్ (28) ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. స్థానికులు చికిత్స నిమిత్తం వారిని సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి జైలు

రుద్రంగి: పోలీస్‌పై దాడిచేసిన వ్యక్తికి వేములవాడ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జ్యోతిర్మయి ఆరు నెలల జైలు, రూ.వెయ్యి జరిమానా విధించినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. 2017లో విధి నిర్వహణలో ఉన్న రుద్రంగి పోలీస్ కానిస్టేబుల్ ఎండీ ఇంతియాజ్‌పై గ్రామానికి చెందిన పెద్ది శ్రావణ్ దాడిచేశాడు. అప్పటి ఎస్సై రమేశ్ కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టి చార్జిషీట్ దాఖలు చేయగా ఏపీపీ విక్రాంత్ ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు. ఈ మే రకు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జ్యోతిర్మయి శ్రావణ్‌కు 6 నెలల జైలు, రూ.వెయ్యి జరిమాన విధించారు. కోర్టు కానిస్టేబల్ శ్రీనివాస్, రుద్రంగి ఎస్సై సిరిసిల్ల అశోక్, కోర్టు మానిటరింగ్ ఎస్సై ర వీందర్, కానిస్టేబుల్ మధుసూదన్‌ను ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించినట్లు సీఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

కవితల పోటీల్లో ప్రతిభ

గంభీరావుపేట: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వచన కవిత పోటీల్లో మండలంలోని లింగన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి నర్మాల జోగేశ్వర్ అవార్డుకు ఎంపికయ్యాడు. 15న హైదరాబాద్‌లో నగదు ప్రోత్సాహం, ప్రశంసాపత్రం అందుకోనున్నాడు. జోగేశ్వర్‌ను ప్రధానోపాధ్యాయుడు గంగారాం, ఉపాధ్యాయులు అభినందించారు.

స్వచ్ఛదనం-పచ్చదనంపై అవగాహన

బోయినపల్లి: తెలంగాణ సాంస్కృతిక సారథి పాత్తూరి రాజు ఆధ్వర్యంలో మండలంలోని నీలోజిపల్లి స్వచ్ఛదనం- పచ్చదనంపై శుక్రవారం కళాప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య తదితరులు ఉన్నారు.

సమ్మెనోటీస్ అందజేత



ఎంపీడీవోకు సమ్మెనోటీస్ అందజేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

వీర్నపల్లి: మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పంచాయితీ కార్మికులు శుక్రవారం ఎంపీడీవో రాఘురాంకు సమ్మెనోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బకాయిల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. డిమాండ్లను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని అన్నారు. కముటం శ్రీనివాస్, తాటికొండ తిరుపతి, గజ్జల ప్రశాంత్, బానోత్ రాజు, నర్సవ్వ, అంజవ్వ, కత్తెరపాక రాజయ్య, కర్కె నరేశ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● దివ్యాంగుల సంక్షేమానికి కృషి

సిరిసిల్లటౌన్: దివ్యాంగుల సంక్షేమానికి తాము ఎల్లవేలలా కృషి చేస్తామని జిల్లా సంఘం అధ్యక్షురాలు ఆకుల సంధ్య పేర్కొన్నారు. సిరిసిల్లలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. డిసెంబర్‌లో దివ్యాంగుల వారోత్సవాల్లో క్రీడలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సంఘం గౌరవ అధ్యక్షులు బియ్యంకార్ శ్రీనివాస్, చీకోటి అనీల్‌కుమార్, జువ్వాజి అమర్నాథ్, బోగ రాజయ్య, శ్రీనివాస్, లత తదితరులు పాల్గొన్నారు.

● ఆత్మహత్యాయత్నానికి కారణమైన పదిమందిపై కేసు

ముస్తాబాద్: తీసుకున్న అప్పులు చెల్లించాలంటూ తల్లీ కూతుళ్లను వేధించడంతోపాటు వారి ఆత్మహత్యాయత్నానికి కారణమైన పదిమందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. మొర్రాయిపల్లెకు చెందిన తల్లీ కూతుళ్లు గురువారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అదేరోజు బాధితుల ఇంటికెళ్లి అప్పు డబ్బులు చెల్లించాలంటూ వేధించడంతోనే ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారని తెలిపారు. విచారణ చేపట్టి పదిమందిపై కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

● గంజాయి కేసులో వ్యక్తికి 8 నెలల జైలు

వేములవాడఅర్బన్: గంజాయి కేసులో ఓ వ్యక్తికి 8 నెలల జైలుశిక్ష విధిస్తూ వేములవాడ ప్రథమశేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ తెలిపారు. గంజాయి సరఫరా చేస్తున్న జాన్ ప్రతాప్‌రెడ్డిపై 23 డిసెంబర్ 2020లో వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి విక్రయిస్తే డయల్ 100 కు ఫోన్‌చేయాలన్నారు.

● చింతలఠాణాలో పశువైద్య శిబిరం

తంగళ్లపల్లి: మండలంలోని చింతలఠాణాలో శుక్రవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ అంజిరెడ్డి పశువులకు టీకాలు వేశారు. గోపాల మిత్రులు సాగర్, సతీష్, సంతోష్, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

● ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

ఎల్లారెడ్డిపేట: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఉద్యోగులకు విరమణ సహజమని పలువురు నాయకులు వ్యాఖ్యానించారు. ఎల్లారెడ్డిపేటలోని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కొడిమ్యాల కుబేర స్వామి ఉద్యోగ విరమణ పొందగా సన్మానించారు. ఎంపీవో సత్తయ్య, ఎంఈవో కృష్ణహరి, కాంప్లెక్స్ హెచ్‌ఎం మనోహర్‌చారి, ఏఎంసీ చైర్‌పర్సన్ సాబేరా బేగం, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, మాజీ ఎంపీపీ పిల్లి రేణుక, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

● కార్యవర్గం ఎన్నిక

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని తంగళ్లపల్లి మజీద్ కమిటీ నూతన కమిటీ నూతన కార్యవర్గాన్ని గౌరవాధ్యక్షుడు మహ్మద్ హైదర్ బాబా ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహ్మద్ ఖాసీం, ఉపాధ్యక్షుడిగా ఎండీ.గౌసుద్దీన్, కోశాధికారిగా ఎండీ.ఖలీద్, కార్యదర్శిగా ఎండీ.షాకీర్, సహాయ కార్యదర్శిగా ఎండీ.ఛాంద్‌మియా, ముఖ్య సలహాదారులుగా ఎడీ.జానీ, సలీం, హమీద్ ఎన్నికయ్యారు.

● సీపీఆర్‌పై అవగాహన

గంభీరావుపేట: మండలకేంద్రంతో పాటు రాజేశ్వర్‌రావునగర్, గోరింటాలలో రోడ్డు భద్రత, సీపీఆర్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి, ఎస్సై శివకుమార్‌లు రోడ్డు ప్రమాదాలు, సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో రమేశ్, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, వైద్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో ఎస్సై ఎల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ.. ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం, మారుతున్న జీవనశైలిలలో భాగంగా గుండెపోటు సంభవిస్తుందన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వయోజన విద్యా కేంద్రాలు ప్రారంభం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని ఐదు గ్రామాల్లో రాజేశ్ ఫౌండేషన్, విశ్వ ప్రగామి ట్రస్ట్ ఆధ్వర్యంలో వయోజన విద్యా కేంద్రాలను ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కుమ్మరి రాజేశ్ శుక్రవారం ప్రారంభించారు. పరికరాలు, బోర్డులు, పలకలు, లైట్స్, మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ.. సామాజిక సేవ ద్వారా ఐదు గ్రామాల్లో వయోజన విద్యా కేంద్రాలను ఏర్పాటు చేశామని, అవకాశాన్ని నిరక్షరాస్యులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో విశ్వగామి ట్రస్టు ప్రతినిధి రాజు, పాస్టర్ బత్తుల యేసుదాసు, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ఇల్లంతకుంట: మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన జితేందర్ గౌడ్ చిక్కుడువానిపల్లె గ్రామంలో నిర్మిస్తున్న పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 5,116 విరాళంగా అందజేశారు. శుక్రవారం ఆయన చిక్కుడువానిపల్లె గ్రామ ముదిరాజు సంఘం సభ్యులకు అందజేశారు.

సన్మానం

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వచ్చారు. రాచర్లగొల్లపల్లిలో ఇటీవల శ్రీనివాస్‌రెడ్డి నూతన గృహప్రవేశం చేయగా ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యేకు శ్రీనివాస్ రెడ్డి తేనీటి విందు ఇచ్చి సన్మానించారు. కోరుట్లపేట మాజీ సర్పంచ్ మేడిపల్లి దేవానందం, పట్టణ అధ్యక్షుడు గుడ్ల శ్రీను ఉన్నారు.



ముస్తాబాద్: మండలంలోని పోతుగల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు నేలపైనే ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. వర్షాలకు ధాన్యం కొట్టుకుపోయి, తడిసిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టిలో ధాన్యం కలిసిపోయి, నష్టాలకు గురవుతున్నారు. ప్లాట్‌ఫాంను సీసీ చేస్తే ఇబ్బందులు తొలగుతాయని రైతులు తెలుపుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
హరినాథ్, కార్యదర్శి, ఏఎంసీ, సెల్‌నెంబర్ 9676666362

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫోటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440243048, 9705346626

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



గంభీరావుపేట: మండలకేంద్రంలో కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



చందుర్తిలో కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు గుండం నర్సయ్య, మెరుగు యాదగిరిగౌడ్, గజ్జెల రాజు, పాల్గొన్నారు.

బోయినపల్లి: బోయినపల్లి అంబేద్కర్ చౌరస్తాలో సీఎం జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండలకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చారు. సీతారామస్వామి దేవస్థానంలో పూజలు చేశారు. మండలశాఖ అధ్యక్షుడు హమీద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పర్శరాములు, నాయకులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : మండలకేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్‌చేశాకరు. రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, వెంకటి, లింగం, ఐలయ్య, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జేటోని ఆధ్వర్యంలో తంగళ్లపల్లిలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, మచ్చ శ్రీనివాస్, చెన్నమనేని ప్రశాంత్, చుక్క రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ షిర్డిసాయిబాబా ఆలయంలో రేవంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు. పాత బస్టాండ్‌లో కేక్‌కట్ చేసి, సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు అందజేశారు. ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం, నాయకులు రాంరెడ్డి, ఏలూరి రాజయ్య, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: చందుర్తిలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి గొట్టే ప్రభాకర్, నాయకులు పులి సత్తయ్య, భీంరాజు కనుకరాజు, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రూరల్ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్, నాయకులు రొండి రాజు, సోయినేని కరుణాకర్, చిలుక ప్రభాకర్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ బాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు గొట్టే రుక్మిణి చేపూరి గంగాధర్ బుర్ర రవీందర్ ప్రభాకర్ గోపాల్, రాస రవి, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: వీర్నపల్లిలో కాంగ్రెస్ నాయకులు సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు.

మాలలు పెద్ద ఎత్తున తరలిరావాలి



మాట్లాడుతున్న మాల మహానాడు నాయకులు

సిరిసిల్ల అర్బన్: జిల్లా కేంద్రంలో ఈనెల 23న నిర్వహించే మాలల బహిరంగసభకు పెద్ద ఎత్తున మాలలు తరలిరావాలని మాలమహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు కోరారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మాల మహానాడు నాయకులు బొల్లుమాల శంకర్, రొడ్డ రామచంద్రం, కమ్మరి రాజేశం, సిరిగిరి రమేష్, దొంగ అంజయ్య, అంబయ్య, బాలయ్య, వంకాయల భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

గంభీరావుపేట: మాలల మహా పాదయాత్ర పోస్టర్‌ను మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఆవిష్కరించారు. ఈనెల 19, 20న జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ చేపట్టిన మహా పాదయాత్రకు జిల్లా నుంచి మాలల తరలిరావాలని పిలుపునిచ్చారు. మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రాజ్‌కుమార్, జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి రాంచంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రాజ్‌కుమార్, నాయకులు రాజు, కడారి సత్యం, మేడ భాస్కర్, అనిల్, రాంచంద్రం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాటర్‌మెలన్‌పై సీఎం చిత్రం



ఎల్లారెడ్డిపేట: సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రానికి చెందిన కార్వింగ్ కళాకారుడు శ్యామంతుల అనిల్‌కుమార్ వాటర్ మెలన్‌పై సీఎం ముఖచిత్రాన్ని చెక్కాడు. రెండు వాటర్‌మెలన్‌లపై 30 నిమిషాల వ్యవధిలో సీఎం ముఖచిత్రాన్ని కార్వింగ్ చేశాడు. అనిల్‌కుమార్ గతంలో వివిధ రాజకీయ నాయకులు, ఇండియన్ ఆర్మీ నాయకులు, రామమందిరం పునర్ ప్రతిష్ఠ సందర్భంగా రామాలయం చిత్రాలను వాటర్‌మెలన్‌పై చెక్కి అబ్బురపరిచాడు. కాంగ్రెస్ నాయకులు దొమ్మాటి నర్సయ్య, సద్ది లక్ష్మారెడ్డి, వంగ గిరిధర్‌రెడ్డి, బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి పలువురు అభినందించారు

గుడుంబా ధ్వంసం

సిరిసిల్లక్రైం: జిల్లావ్యాప్తంగా శుక్రవారం పోలీసులు దాడిచేసి 18 లీటర్ల గుడుంబాను సీజ్ చేశారని, 43 లీటర్ల జాగిరి నేలమట్టం చేసి 12 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. నిషేధిత నాటుసారాను తయారుచేయడం చట్టరీత్యా నేరమన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
సిరిసిల్ల జిల్లా :
9951602934, 9010610963
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
సిరిసిల్ల : రఘు - 7331119957
వేములవాడ : నవీన్ - 7997958211
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899